**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

28th January, 2026

**బహిరంగ లేఖ**

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు: ప్రజాస్వామ్య పండుగా? లేక అధికార పార్టీ వేసిన కుట్రా?

## మేడారం సమ్మక్క సారక్క జాతరను అవమానపర్చిన రాష్ట్ర ఎన్నికల సంఘం

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ చూస్తుంటే ఒక్కటే ప్రశ్న తలెత్తుతోంది: అసలు ఇది ఎన్నికలా? లేక ప్రతిపక్షాలను దెబ్బకొట్టడానికి వేసిన ఒక **"పొలిటికల్ అంబుష్"** (రాజకీయ ఉచ్చు) నా? ఓటర్ల లిస్టు సరిచూసుకోవడానికి కేవలం **ఒక్క రోజు**, నామినేషన్లు వేయడానికి **రెండే రెండు రోజులు**, ప్రచారం కోసం కనీసం వారం రోజులు కూడా టైం ఇవ్వకపోవడం అంటే.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. షెడ్యూల్ ప్రకటన తేదీకి, మరియు నోటిఫికేషన్ జార్ చేసిన తేదీకి ఒక్క రోజు వ్యవధి కూడా ఇవ్వక పోవడం, దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి.

అంతే కాక, **మేడారం సమ్మక్క సారక్క జాతర**, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజా పండుగ. దాదాపు ప్రతి ఇంటినుండి తెలంగాణ వ్యాప్తంగా మేడారం జాతరకు వెళ్తారు, అక్క డా ఒకటి రెండు రోజులుండి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకునే అతిపెద్ద సంప్రదాయ పండుగ. కావాలనే ప్రజల మనోభావాలు పట్టీకుండా, ఎన్నికల కమిషన్ ప్రభుత్వం చేతిలో **తోలుబొమ్మలా** మారి, నియతృత్వంగా ఎన్నికల నిర్వహణకు పాల్పడటం తెలంగాణ ప్రజల విశ్వాసాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బదీయడమే. ఎన్నికలంటే ఎన్నికల సంఘం ఆఫీసులో క్లర్కుల మాదిరి ఫైళ్లు క్లియర్ చేసినట్టు కాదు, అవి మన ప్రజాస్వామ్యానికి పునాదులు ఎనీ విషయాన్ని రాష్ట ఎన్నికలసంఘం మరవడం బాధాకరం.

రాష్ట్రంలో **ఎలాంటి రాజ్యాంగ అత్యవసర పరిస్థితి లేదు, పాలన ఆగిపోలేదు..** మరి ఇంత ఊపిరాడని హడావుడి ఎందుకు? కానీ ఎన్నికల సంఘం మాత్రం ప్రజాస్వామ్య ఎన్నికలంటేనే ఏదో ఒక పెద్ద తలనొప్పి అన్నట్టు, దాన్ని ఎలాగోలా 'సామ దాన భేద దండోపాయాలతో' త్వరగా చుట్టేయాలనే ధోరణితో వ్యవహరిస్తోంది. **ఇంతటి అతి తక్కువ గడువు ఉన్న షెడ్యూల్.. ప్రతిపక్షాలను, స్వతంత్ర అభ్యర్థులను, ముఖ్యంగా కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే మహిళలను, యువతను కోలుకోలేని విధంగా దెబ్బతీస్తుంది.**

**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

అదే సమయంలో, క్షేత్రస్థాయిలో యంత్రాంగంపై పట్టున్న **అధికార పార్టీకి ఇది అనైతికమైన ఆధిక్యతను** కల్పిస్తుంది. ఇది అందరికీ సమాన అవకాశాలు ఇచ్చే పోటీ కాదు;

ఇది అడ్డగోలుగా సృష్టించిన '**వ్యవస్థీకృత అసమానత**', అడ్డగోలుగా అధికార పార్టీకి అడ్వాంటేజ్ ఇచ్చే **"సిస్టమాటిక్ సెట్టింగ్" వలె కన్పిస్తుంది.**

**ఒక చిన్న వార్డులో రెండు వేల మంది ఓటర్లు ఉన్నా**, ఇంటింటికీ తిరిగి ప్రజల కష్టసుఖాలు విని, వాళ్లకు ప్రత్యామ్నాయాలు చెప్పడానికి సమయం పడుతుంది. కానీ ఇలా గడువును కుదించడం వల్ల ఎన్నికలు అంటే సిద్ధాంతాల పోరాటం కాకుండా.. కేవలం **పైసలు, మద్యం, కండబలంతో** నడిపించే తంతుగా మారిపోతాయి.

**రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ZA ప్రకారం, ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరపడం ఎన్నికల సంఘం బాధ్యత. అందుకే, ఈ అడ్డగోలు షెడ్యూల్ తప్పు అని చెబుతున్నాం. రాజ్యాంగ పరిరక్షకుడిగా గౌరవనీయులైన గవర్నర్ గారు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విన్నవిస్తున్నాం. ఈ షెడ్యూల్ ప్రకటించిన తీరు చూస్తుంటే, ఎన్నికల సంఘం తన రాజ్యాంగ స్వయం ప్రతిపత్తిని పక్కన పెట్టి, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంతో కుమ్మక్కైందా? లేక వాళ్ల చేతిలో కీలుబొమ్మగా మారిందా? అన్న అనుమానం ప్రజల్లో బలంగా కలుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలను కేవలం ఒక "మేనేజ్డ్" డ్రామాగా మార్చేయడం వల్ల స్వేచ్ఛాయుత ఎన్నికల స్ఫూర్తి దెబ్బతింటుంది, ఇది రాజ్యాంగ విరుద్ధం.** ఎన్నికలు ఎంత వేగంగా అయిపోయాయన్నది ముఖ్యం కాదు, ప్రజలు ఎంత నిజాయితీగా, ప్రలోభాలకు గురికాకుండా తమ నాయకుడిని ఎంచుకున్నారన్నదే ముఖ్యం. **దురదృష్టవశాత్తూ, తెలంగాణ ఎన్నికల సంఘం ఈ నిజాన్ని మర్చిపోయి ప్రజాస్వామ్యాన్ని ఒక మొక్కుబడి వ్యవహారంగా మార్చేస్తోంది.**

**ఇట్లు, మీ,**

**డాక్టర్ శ్రవణ్ కుమార్ దాసోజు**